ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 23.12.2025 సమయం. 0705 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం విజయవంతంగా ముగియడం దేశ వాణిజ్య దౌత్యానికి నిదర్శనమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

2. గత పదకొండు సంవత్సరాలలో దేశ ఆరోగ్య సంరక్షణ రంగంలో గణనీయమైన పరివర్తన జరిగిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ అన్నారు.

3. అమెరికాకు చెందిన AST స్పేస్‌మొబైల్ బ్లూబర్డ్ బ్లాక్-2 కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని ఇస్రో LVM3-M6 రాకెట్ ద్వారా రేపు ఉదయం 8 గంటల 54 నిమిషాలకు ప్రయోగించనుంది.

4. ఐదు మ్యాచ్‌ల మహిళా క్రికెట్ సిరీస్‌లో భాగంగా రెండో టీ20 మ్యాచ్ ఈరోజు విశాఖపట్నంలోని డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో భారత్, శ్రీలంక మధ్య జరగుతుంది.

---------------------------------------------

**REV. SHAH- NZ FTA**

భారత్-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (FTA) విజయవంతంగా ముగియడం దేశ వాణిజ్య దౌత్యానికి ఒక నిదర్శనమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్

సింగ్ అన్నారు. ఇరుదేశాల FTA 20 బిలియన్ డాలర్ల పెట్టుబడిని మన దేశానికి తీసుకువస్తుందని అమిత్ షా సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. FTA భారతీయ ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులు, రైతులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు, విద్యార్థులు, యువతకు లాభదాయకమైన అవకాశాలను అందిస్తుందని అమిత్ షా అన్నారు. రెండు దేశాల మధ్య పెరుగుతున్న పరస్పర విశ్వాసం, దీర్ఘకాలిక శ్రేయస్సుకు ఇరు దేశాలు కట్టుబడి ఉన్న విషయాన్ని ఈ ఒప్పందం తెలియజేస్తుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. FTA భారత ఎగుమతులకు శక్తివంతమైన ప్రోత్సాహాన్ని ఇస్తుందని, కీలక రంగాలను బలోపేతం చేస్తుందని కూడా రాజ్ నాథ్ సింగ్ సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు.

**NSD**

-------------------------------

**GOVT – HEALTH**

నరేంద్ర మోది ప్రభుత్వ హయాంలో గత పదకొండు సంవత్సరాలలో దేశ ఆరోగ్య సంరక్షణ రంగంలో గణనీయమైన పరివర్తన జరిగిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ అన్నారు. ప్రాథమిక స్థాయి నుండి తృతీయ స్థాయి వరకు మొత్తం ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేసిందని మంత్రి తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన వర్ధమాన్ మహావీర్ వైద్య కళాశాల సఫ్దర్‌జంగ్ హాస్పిటల్ 7వ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ.. నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను సరసమైన ధరలకు అందరికీ అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వ కృషి చేసిందని అన్నారు. పేద, నిరుపేద ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించడానికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని అనుప్రియా పటేల్ చెప్పారు.

**Byte - Anupriya Patel**

**NSD**

--------------------------

**GOYAL- MSME**

దేశ పురోభివృద్ధికి మద్దతు ఇవ్వడంలో ప్రైవేట్, విదేశీ బ్యాంకులతో సమానంగా నిలబడి, బలమైన పోటీతత్వ సంస్థలుగా ప్రభుత్వ రంగ బ్యాంకులు ఆవిర్భవించాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఎంఎస్ఎంఈ బ్యాంకింగ్ విశిష్ట పురస్కారాల ప్రదాన కార్యక్రమంలో ప్రసంగిస్తూ గోయల్ ఈ విషయం తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు మద్దతు ఇవ్వడంలో బ్యాంకింగ్ వ్యవస్థ పోషిస్తున్న కీలక పాత్రను వివరిస్తూ.. చిన్న పారిశ్రామికవేత్తల వృద్ధికి సకాలంలో తగినంత రుణం లభించడం లక్ష్యంగా ఉందని గోయల్ అన్నారు. గతంలో అనధికారిక రుణ వనరులపై ఆధారపడిన చిన్న రుణగ్రహీతలతో సహా, ఎంఎస్ఎంఈలకు సంస్థాగత ఆర్థిక సహాయాన్ని అందించడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషించాయని గోయల్ చెప్పారు.

కాగా భారతదేశం-న్యూజిలాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఏ) గురించి ప్రస్తావిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మార్గదర్శకత్వంలో ఏడవ ఎఫ్‌టిఏ ఒప్పందం కుదిరిందని మంత్రి అన్నారు. రాబోయే 15 సంవత్సరాలలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిగా 20 బిలియన్ల అమెరికన్ డాలర్లను పెట్టుబడి పెట్టడానికి న్యూజిలాండ్ ఒక కట్టుబడి ఒప్పందం చేసుకుందని ఆయన వివరిస్తూ....

**S/B PIYUSH GOYAL**

**NSD**

---------------------------

**PM- NITISH**

బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నిన్న న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలుసుకున్నారు. ఆయన వెంట రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి, కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ కూడా ఉన్నారు. ఇదిలా ఉండగా నితీష్ కుమార్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కూడా సమావేశమయ్యారు. బీహార్‌లో ప్రజా సంక్షేమం, సుపరిపాలనను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడానికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని అమిత్ షా సామాజిక మాధ్యమ పోస్ట్ లో

పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**ISRO SATELLITE LAUNCH**

అమెరికాకు చెందిన AST స్పేస్‌మొబైల్ బ్లూబర్డ్ బ్లాక్-2 కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని ఇస్రో LVM3-M6 రాకెట్ ద్వారా రేపు ఉదయం 8 గంటల 54 నిమిషాలకు ప్రయోగించనుంది. LVM3 రాకెట్ దిగువ భూకక్ష్య లోకి ఈ ఉపగ్రహాన్ని చేరుస్తుంది. బ్లూబర్డ్ బ్లాక్-2 అనేది అతి పెద్ద వాణిజ్య మిషన్. ఈ వాణిజ్య కమ్యూనికేషన్ ఉపగ్రహం భారత్ నుండి ప్రయోగించబడుతుంది. ఇది గ్లోబల్ 4G/5G కనెక్టివిటీని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది, అంతరిక్షం నుండి నేరుగా కాల్‌ను, వెబ్ యాక్సెస్, వీడియో సేవలను అనుమతిస్తుంది.

**NSD**

---------------------------

**MEA-AFGHAN MINISTER VISIT**

ఆఫ్ఘనిస్తాన్‌కు దీర్ఘకాలికంగా ఔషధాల సరఫరాపై దృష్టి సారించి, మానవతా సహాయం, ఆరోగ్య సంరక్షణ సహకారాన్ని కొనసాగించడానికి భారత్ కృత నిశ్చయంతో ఉంది. గత వారం మన దేశ పర్యటనకి వచ్చిన ఆఫ్ఘనిస్తాన్ ప్రజారోగ్య శాఖ మంత్రి మౌల్వి నూర్ జలాల్ జలాలీతో జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి. నడ్డా ఈ విషయాన్ని పునరుద్ఘాటించారు. ఆఫ్ఘన్ ప్రజల వైద్య అవసరాలకు భారత్ అందిస్తున్న నిరంతర మద్దతును కొనసాగిస్తూ ఈ సమావేశంలో క్యాన్సర్ మందులు, వ్యాక్సిన్లను లాంఛనంగా అందజేశారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

---------------------------

**RABI CROPS- REPORT**

ఈ సంవత్సరంలో ఇప్పటివరకు ఐదు కోట్ల 80 లక్షల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో రబీ పంటలు నాటారు. ఇది గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే సుమారు ఎనిమిది లక్షల హెక్టార్లు ఎక్కువ. ఈ మేరకు వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈ నెల 19వ తేదీ నాటికి రబీ పంటల సాగు విస్తీర్ణ పురోగతిని విడుదల చేసింది. గత సంవత్సరం ఇదే కాలంలో 300 లక్షల హెక్టార్లతో పోలిస్తే, ఈ సంవత్సరం గోధుమ పంట కింద 301 లక్షల హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో సాగు చేస్తునట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. పప్పుధాన్యాల సాగు విస్తీర్ణం 126 లక్షల హెక్టార్లకు పైగా ఉండగా, వరి సాగులో 13 లక్షల హెక్టార్లకు పైగా గణనీయమైన పెరుగుదల నమోదైందని ఆ నివేదికలో మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

---------------------------

**WOMEN'S T20 CRICKET**

ఐదు మ్యాచ్‌ల మహిళా క్రికెట్ సిరీస్‌లో భాగంగా రెండో టీ20 మ్యాచ్ ఈరోజు విశాఖపట్నంలోని డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో భారత్, శ్రీలంక మధ్య జరగుతుంది. ఈ మ్యాచ్ సాయంత్రం 7 గంటలకు ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో భారత జట్టు 1-0 ఆధిక్యంలో ఉంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని భారత జట్టు విశాఖపట్నంలో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో శ్రీలంకపై ఎనిమిది వికెట్ల తేడాతో విజయం సాధించింది.

**NSD**

---------------------------

**GOVT - EIGHT CORE INDEX**

గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే ఈ ఏడాది నవంబర్‌లో ఎనిమిది కీలక పరిశ్రమల సంయుక్త సూచీ 1.8 శాతం పెరిగింది. నవంబర్‌లో సిమెంట్, ఉక్కు, ఎరువులు, బొగ్గు ఉత్పత్తి సానుకూల వృద్ధిని నమోదు అయ్యాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే ఈ ఏడాది నవంబర్‌లో బొగ్గు ఉత్పత్తి 2.1 శాతం, ఎరువుల ఉత్పత్తి 5.6 శాతం, సిమెంట్ ఉత్పత్తి 14.5 శాతం, ఉక్కు ఉత్పత్తి 6.1 శాతం పెరిగాయని మంత్రిత్వ శాఖ

పేర్కొంది. అయితే, నవంబర్‌లో ముడి చమురు ఉత్పత్తి 3.2 శాతం, సహజ వాయువు ఉత్పత్తి 2.5 శాతం తగ్గాయి.

**NSD**

--------------------------

**GAURAV 22.12.2026**

**REV. SHAH- NZ FTA**

**Union Home Minister Amit Shah and Defence Minister Rajnath Singh have said that the successful conclusion of the India- New Zealand Free Trade Agreement (FTA) is a defining moment for India's trade diplomacy.** In a social media post, Mr Shah said that the India-New Zealand FTA brings in a 20 billion dollar investment. He said that the FTA offers lucrative opportunities for Indian innovators, entrepreneurs, farmers, Micro, Small, and Medium Enterprises, students, and youth. He added that the agreement is a textbook example of people-centric foreign policy, fulfilling citizens aspirations under the leadership of Prime Minister Narendra Modi. **Defence Minister Rajnath Singh has said that the agreement reflects growing mutual trust and shared commitment to long-term prosperity between the two nations. Mr Singh in a social media post said that FTA will give a powerful boost to Indian exports and strengthen key sectors.**

**SAUMYA/2003 HRS**

**SJ MP-I 23.12.2025**

**RABI CROPS- REPORT**

Rabi crops have been sown in over five hundred 80 lakh hectares this year till date which is more than around eight lakh hectares during the corresponding period last year. The Ministry of Agriculture and Farmers Welfare has released the progress of area coverage under Rabi crops as of the 19th of this month. The Ministry said that more than 301 lakh hectares area coverage has been reported under Wheat as compared to 300 lakh hectares during the corresponding period last year. It added that pulses coverage stands at over 126 lakh hectares, while rice recording a

significant rise of more than 13 lakh hectare.

**ARZOO/ISHANI/0459/ HRS**

**SJ 23.12.2025**

**GOVT - EIGHT CORE INDEX**

The combined Index of Eight Core Industries increased by 1.8 per cent in November this year as compared to same month last year. The Commerce and Industry Ministry said, the production of Cement, Steel, Fertilizer and Coal recorded positive growth in November. The Ministry said, the Coal production increased by 2.1 per cent, Fertilizer production by 5.6 per cent, Cement production by 14.5 per cent and Steel production increased by 6.1 per cent in November this year as compared to same month last year. However, the Crude Oil production declined by 3.2 per cent and Natural Gas production also declined by 2.5 per cent in November. The Index of Eight Core Industries measures the combined and individual performance of production of eight core industries - Coal, Crude Oil, Natural Gas, Refinery Products, Fertilizers, Steel, Cement and Electricity. The eight core industries comprise over 40 percent of the weight of items included in the Index of Industrial Production.

**<><>CB/DIPENDRA/0446/HRS**

**SJ MP-I 23.12.2025**

**MEA-AFGHAN MINISTER VISIT**

India has reaffirmed its commitment to continued humanitarian assistance and healthcare cooperation with a focus on the long-term supply of medicines to Afghanistan. Union Minister of Health and Family Welfare J.P. Nadda reiterated this during a bilateral meeting with Afghanistan's Minister of Public Health, Mawlawi Noor Jalal Jalali who was on visit to India last week. Ministry of External Affairs in a statement said that during the meeting a symbolic handover of cancer medicines and vaccines was made, reflecting India’s continued support to the medical needs of the Afghan people. A larger consignment of medicines, vaccines, and a 128-slice CT scanner is being dispatched to Afghanistan to strengthen its healthcare system. Afghan Minister was on visit to India from 16th to 21st of this month during which he also participated in the 2nd WHO Global Summit on Traditional Medicine held in New Delhi. During his stay, Mr Mawlawi Noor Jalal Jalali also met Minister of State for External Affairs Kirti Vardhan Singh. During the meeting, both sides discussed ongoing

healthcare-related development projects, formation of a Joint Working Group on Health, establishment of cancer treatment facilities in Afghanistan, and sending a team of medical doctors to Afghanistan for capacity-building programs for Afghan doctors. The Afghan Minister also met Union Minister of of Ayushn Prataprao Jadhav and they discussed opportunities for knowledge exchange and cooperation in education, research, and regulation of traditional medicines.

**<><>CB/PALLAVI/ANAND/0415/HRS**

**SJ MP-I 23.12.2025**

**GOVT - HEALTH**

Union Minister of State for Health and Family Welfare Anupriya Patel has said that the country has witnessed a profound transformation in its healthcare landscape under the Narendra Modi government in the past eleven years. The Minister said, the government has made its best efforts to strengthen the entire healthcare system from primary to tertiary healthcare. Addressing the 7th Convocation Ceremony of Vardhman Mahavir Medical College and Safdarjung Hospital in New Delhi today, Mrs Patel said, the aim of the the government is to make healthcare accessible and affordable with quality. She said, the government is running several schemes to provide financial protection to the poor and needy population. The Union Minister informed that more than 62 crore people are being provided with free health coverage up to 5 lakh rupees under the Ayushman Bharat - PMJAY scheme, the largest health coverage scheme in the world. She added that there are also schemes like Pradhan Mantri Jan Aushadhi Pariyojana and Amrit Pharmacies are also providing medicines, medical devices and surgical implants at discounted rates.

**(Byte - Anupriya Patel)**

Union Minister Anupriya Patel Minister said that the number of medical colleges has increased from 387 in 2014 to over 800 while the number of MBBS seats has gone up from 51 thousand to one lakh 28 thousand seats and Post Graduate seats from 31 thousand to around 82,000 seats at present. Mrs Patel said that over one lakh 78 thousand Ayushman Aarogya Mandirs are also operational across the country to provide comprehensive primary care services to the people.

**<><>ANAND/DIPENDRA/0449 HRS**

**SJ MP-II 23.12.2025**

**ISRO SATELLITE LAUNCH**

The United States' AST SpaceMobile BlueBird Block-2 communication satellite will be launched by ISRO tomorrow at 8:54 am local time aboard the LVM3-M6 rocket. This sixth operational flight of LVM3 is a dedicated commercial mission that will place the satellite into Low Earth Orbit. BlueBird Block-2 will be the largest commercial communication satellite in LEO and the heaviest payload launched by LVM3 from India. The satellite is part of AST SpaceMobile's next-generation system to provide direct cellular broadband connectivity to standard smartphones without special hardware. It aims to offer global 4G/5G connectivity, enabling calls, web access, and video services directly from space. LVM3 is a three-stage launch vehicle developed by ISRO and has previously launched Chandrayaan-2, Chandrayaan-3, and OneWeb missions.

**NANDINI/ANI/0414HRS**

**GAURAV 22.12.2025**

**PM- NITISH**

Chief Minister of Bihar Nitish Kumar today met Prime Minister Narendra Modi in New Delhi. On this occasion, Deputy Chief Minister of Bihar, Samrat Choudhary and Union Minister Rajiv Ranjan Singh were also present. Meanwhile, Mr Kumar also met Union Home Minister Amit Shah. In a social media post, Mr Shah said that the NDA government is committed to taking public welfare and good governance in Bihar to greater heights.

**<><>ISHANI/ARZOO/2030 HRS**

**SJA NP-1 22.12.2025**

**GOYAL- MSME**

Union Minister of Commerce and Industry Piyush Goyal has said that public sector banks have emerged as strong and competitive institutions, standing shoulder to shoulder with private and foreign banks in supporting India's growth. Mr Goyal stated thsi while addressing the MSME Banking Excellence Awards in New Delhi today. Highlighted the critical role of the banking system in supporting micro, small and medium enterprises

(MSMEs), Mr Goyal said that access to timely and adequate credit has been central to the growth of small entrepreneurs. He underlined that banks have played a key role in extending institutional finance to MSMEs, including small borrowers who earlier depended on informal sources of credit.

Referring to the announcement of the India-New Zealand Free Trade Agreement (FTA) earlier in the day, the Minister said that it was the seventh FTA concluded under the guidance of Prime Minister Narendra Modi. Hee said New Zealand has made a binding commitment to invest 20 billion US dollars as foreign direct investment over the next 15 years. He added that this marked a significant shift compared to the 70 million US dollars invested by New Zealand in India over the past 25 years. Mr Goyal added that the agreement is expected to bring substantial investments in innovation, manufacturing and exports, with India emerging as a manufacturing base not only for New Zealand but also for other global markets. He emphasised that the MSME sector would be the biggest beneficiary of these developments.He also highlighted that the India-New Zealand FTA was negotiated by a team that was almost entirely women officers, making it the first such agreement finalised by women,underscoring the leadership role played by women in India’s growth journey.

**<><> Pallavi/ Anand 2231**

**SJ MP-II 23.12.2025**

**WOMEN'S T20 CRICKET**

In Women's Cricket, second T20 game of the five-match series between India and Sri Lanka will be played Dr YS Rajasekhara Reddy ACA-VDCA Stadium in Visakhapatnam today. The match is scheduled to begin at 7 pm local time. The hosts have taken 1-0 lead in the series. Indian team led by captain Harmanpreet Kaur had defeated Sri Lanka by eight wickets in the opening T20 match in Visakhapatnam last Sunday.

**NANDINI/NET/0526HRS**